**PRESS RELEASE**

# ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ 'బిగ్ బిలియన్ డేస్' పండుగ కార్యక్రమంలో ఇ-కామర్స్ బాటలో 70 శాతం మంది కిరాణా దుకాణదారులు, రిటైలర్లు

- 'బిగ్ బిలియన్ డేస్' 2021 సందర్భంగా ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ వేదికపై కిరాణా సభ్యుల్లో 30 % వృద్ధి
- కొత్త హాట్ స్పాట్స్ గా వృద్ధి చెందిన క్రమంలో ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల నుంచి బి2బి లావాదేవీలు

బెంగళూరు, అక్టోబర్ 12, 2021: దేశీయంగా వృద్ధి చెందిన ఫ్లిప్ కార్ట్ గ్రూప్ డిజిటల్ బి2బి మార్కెట్ ప్లేస్ అయిన ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ వరుసగా రెండో ఏడాది 'ది బిగ్ బిలియన్ డేస్' ను ప్రారంభించి దేశవ్యాప్తంగా కిరాణా వ్యాపారులు, రిటైలర్లకు పండుగ సంబరం అందించింది. 'ది బిగ్ బిలియన్ డేస్' 2021 అక్టోబర్ 10న ఇది ముగిసింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే, ఈసారి దేశవ్యాప్తంగా 70 శాతం మంది కిరాణా దుకాణదారులు, రిటైలర్లు ఇ-కామర్స్ బాటలో పయనించారు. పండుగ సందర్భంగా 24 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 10,000కు పైగా పిన్ కోడ్ లలో 5 లక్షలకు పైగా కిరాణా వ్యాపారులు ఈ వేదికప్ ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ బెస్ట్ ప్రైస్ స్టోర్స్ ద్వారా షాపింగ్ చేశారు.

కిరణా దుకాణదారులు, రిటైల్ వ్యాపారులను డిజిటైజింగ్ పట్ల ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ తన దృష్టి కేంద్రీకరించడాన్ని కొనసాగించనుంది. ఈ బిగ్ బిలియన్ డేస్ లో ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ 30 శాతం వృద్ధిని చవిచూసింది. భోపాల్, కోట, లక్నో, జిరాక్ పూర్ వంటి పట్టణాల నుంచి కిరాణావ్యాపారులు సంస్థ విక్రయాల్లో 1.8 రెట్ల వృద్ధికి కారణమయ్యారు. ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ జనరల్ మర్కండైజ్ విభాగం కొనుగోళ్లలో 124% వృద్ధిని చవిచూసింది. గ్రాసరీకి డిమాండ్ 50 శాతం పెరగింది. ఫ్యాషన్ విభాగం విక్రయాలు 24% మేర వృద్ధి చెందాయి.

బి2బికి సంబంధించి ట్రెండ్ డిజిటల్ కామర్స్ కు మారిపోయిందనేందుకు ఇది సంకేతంగా నిలిచింది. ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ సభ్యుల్లో 45% మంది ఆన్ లైన్ లో లావాదేవీలు నిర్వహించారు. వారిలో 35% మంది ఇ-కామర్స్ కు సంబంధించి నమ్మకం, సౌలభ్యం సవాళ్ళను అధిగమించిన నేపథ్యంలో సెల్ఫ్ సర్వీస్ ను ఎంచుకున్నారు. ఈ వేదిక డెలివరీల్లో రోజుకు 50శాతం వృద్ధిని కూడా చవిచూసింది.

ఈ సందర్భంగా ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, హెడ్ ఆదర్శ్ మీనన్ మాట్లాడుతూ, "వరుసగా రెండో ఏడాది కూడా బిగ్ బిలియన్ డేస్ సేల్ ను విజయవంతం చేసినందుకు గాను మా భాగస్వాములకు మా ధన్యవాదాలు. పండుగ కార్యక్రమానికి వచ్చిన స్పందన మాకెంతో ఆనందం కలిగించింది. రిటైల్ వ్యవస్థకు ఇది భారీగా ఊతమిస్తుందని మేం విశ్వసిస్తున్నాం. మేం అనుసరించే టెక్నాలజీ ఫస్ట్ విధానం చిన్న వ్యాపారాలు వృద్ధి చెందేందుకు తోడ్పడింది. ఇ-కామర్స్ ను అనుసరించేలా చేయడానికి దారి తీసింది.

డిజిటైజేషన్ ను వేగవంతం చేసింది. డిజిటైజేషన్ తో బలోపేతమైన, మరింతగా కోలుకునే శక్తి, మరింత స్వయం సమృద్ధ బి2బి వ్యవస్థ ఫలితాలు దీర్ఘ కాలంలో కనిపిస్తాయి. కిరాణ వ్యాపారులు, రిటైలర్లకు డిజిటైజేషన్ ను అందించడం ద్వారా మేం అందించే వి లువను మెరుగుపరిచేందుకు కూడా మేం ప్రయత్నిస్తున్నాం” అని అన్నారు.

ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ అందించిన క్రెడిట్ మద్దతుకు భారీ స్పందన లభించింది. సుమారుగా 1.5 లక్షల మంది కిరాణా వ్యాపారులు 14 రోజుల వడ్డీ రహిత క్రెడిట్ ను ఎండ్ టు ఎండ్ డిజిటల్ ప్రక్రియ ద్వారా పొందారు. బైనౌ పే లేటర్ 10 వేల నుంచి 25 లక్షల దాకా క్రెడిట్ సౌకర్యం విధానంలో బ్యాంకులు, ఫిన్ టెక్ రుణదాతల ద్వారా పొందారు. బిగ్ బిలియన్ డేస్ సందర్భంగా బ్యాంకింగ్, ఆర్థిక సేవల భాగస్వాముల ద్వారా ఈ వేదిక వివిధ విభాగాల్లో తన సభ్యులకు రూ.165 కోట్ల మేరకు క్రెడిట్ సదుపాయాన్ని అందించగలిగింది. కార్యాలయాలు, సంస్థలు కూడా ఇ-కామర్స్ ను ఎంచుకున్నాయి.

బిగ్ బిలియన్ డేస్ సందర్భంగా తమ టోకు కొను గోళ్లపై 5,400 మందికి పైగా కస్టమర్లు జీఎస్టీ ప్రయోజనాలను క్లెయిం చేసుకున్నారు.

2020లో ప్రారంభించబడిన ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్, చిన్న పట్టణాలతో సహా దేశవ్యాప్తంగా కిరాణాలు, ఎంఎస్ఎంఈలకు తన సేవలను అందించేందుకు చాలా వేగంగా విస్తరించడం మొదలుపెట్టింది. ఈ వేదిక ఫ్యాషన్, గ్రాసరీ లేదా జనరల్ మర్కండైజ్ – వినియోగదారులకు అవసరమైన ప్రతీ విభాగంలోనూ విస్తృత శ్రేణి ఎంపికలను అందిస్తుంది.

ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ అనేది ఫ్లిప్ కార్ట్ గ్రూప్ అనుభవం తోడ్పాటును తీసుకుంటుంది, పరిశ్రమను అర్థం చేసుకుంటుంది, డిజిటల్ యుగంలో కిరాణాలు, రిటైలర్లకు మెరుగైన సేవలు అందించే సామర్థ్యం కలిగిఉంది. కిరాణా దుకాణదారులు, రిటైలర్లు తమ ప్రాధాన్యపూరిత కొనుగోలు విధానంగా ఇ- కామర్స్ ను ఉపయోగించడాన్ని అధికం చేస్తున్నారు. ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ దేశవ్యాప్తంగా 15 లక్షల మంది సభ్యులకు తన సేవలను అందిస్తోం ది. కిరాణాలు, హొరెకా (హోటల్స్, రెస్టారెంట్స్, కెఫెటేరియా), ఒ అండ్ ఐ (ఆఫీసెస్, ఇనిస్టిట్యూషన్స్) వీటిలో ఉన్నాయి.

ఫ్లిప్ కార్ట్ గ్రూప్ గురించి:

భారతదేశ అగ్రగామి డిజిటల్ కామర్స్ సంస్థల్లో ఫ్లిప్ కార్ట్ గ్రూప్ ఒకటి. దీని గ్రూప్ కంపెనీల్లో ఫ్లిప్ కార్ట్, మింత్రా, ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్, క్లియర్ ట్రిప్ ఉన్నాయి. ఈ గ్రూప్ భారతదేశ అగ్రగామి పేమెంట్స్ యాప్ అయిన ఫోన్ పే లో కూడా మెజారిటీ వాటాదారుగా ఉంది.

2007లో ప్రారంభమైన ఫ్లిప్ కార్ట్ లక్షలాది వినియోగదారులు, విక్రేతలు, వ్యాపారులు, చిన్న వ్యాపార సంస్థలకు భారతదేశ డిజిటల్ కామర్స్ విప్లవంలో భాగమయ్యేలా చేసింది. 350 మిలియన్లకు పైగా నమోదిత కస్టమర్లతో, 80కిపైగా విభాగాల్లో 150 మిలియన్లకు పైగా ఉత్పత్తులను అందిస్తోంది. భారతదేశంలో వ్యాపారాన్ని ప్రజాస్వామీకరించేందుకు మేం చేస్తున్న ప్రయత్నాలు ఎందరికో యాక్సెస్ ను, అందుబాటును అందించాయి. కస్టమర్లకు ఆనందాన్ని అందించాయి. వ్యవస్థలో ఎన్నో లక్షల ఉపాధి అవకాశాలను సృష్టించాయి. ఎంటర్ ప్రెన్యూర్స్ తరాలకు సాధికారికత కల్పించాయి. పరిశ్రమలోనే మొదటివి అని చెప్పదగ్గ ఎన్నో వినూత్నతలు ప్రవేశపెట్టేందుకు ఇక్కడి ఎంఎస్ఎంఈలు మాకు స్ఫూర్తిగా నిలిచాయి. క్యాష్ ఆన్ డెలివరీ, నో కాస్ట్ ఈఎంఐ, ఈజీ రిటర్న్స్ వంటి అగ్రగామి సేవలకు ఫ్లిప్ కార్ట్ పేరొందింది. కస్టమర్ కేంద్రిత వినూత్నతలు ఆన్ లైన్ షాపింగ్ ను కోట్లాది మంది భారతీయులకు మరింత చేరువ చేశాయి. అందుబాటు ధరలను అందించాయి. గ్రూప్ కంపెనీలతో కలసి ఫ్లిప్ కార్ట్ సాంకేతికత ద్వారా భారతదేశంలో వ్యాపారాన్ని పరివర్తింపజేసేందుకు కట్టుబడి ఉంది.

For more information, please write to media@flipkart.com